

# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 21-1-2026 పేజీలు : 10


వర్ధన్నపేట జనవరి 20, ప్రజా జ్యోతి :

మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో పార్టీలు అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముమ్మరం చేశాయి. అభ్యర్థుల ఎంపిక గెలుపు వ్యూహాలు రూపొందించే దిశగా అడుగులు వేస్తున్నాయి. వార్డులు వారీగా ఎవరికి టికెట్ ఇస్తే విజయ అవకాశాలుంటాయో ముఖ్య నాయకులు సమాలోచనలు జరుపుతున్నారు. నిన్నటి వరకు బరిలో మేమంటే మేమంటూ ఆశించే నాయకులంతా రిజర్వేషన్లు రాకపోయే సరికి కాస్త నిరుత్సాహపడుతున్నారు. మరోవైపు గెలుపు గుర్రాలకి టికెట్లు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రధాన పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. రిజర్వేషన్లు ఖరారు అనంతరం అర్హులైన వారికోసం వడపోతకు సిద్ధమవుతున్నాయి. ఆర్థికంగా, బలంగా ఉన్న వారితో పాటు ప్రజల్లో గుర్తింపు ఉన్నవారికి టికెట్ ఇవ్వాలని యోచిస్తున్నాయి. ఇందుకోసం సర్వేల ద్వారా గుర్తించి, ఎవరు మెరుగ్గా ఉంటే వారికి బి ఫాం ఇవ్వాలని చూస్తున్నాయి.వర్ధన్నపేట మున్సిపాలిటీ రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అధికార పార్టీ టికెట్ కోసం ఆశావాహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వార్డు స్థాయి నుంచి మండల స్థాయి వరకు నేతల చుట్టూ తిరుగుతూ, పార్టీ పెద్దలను కలుస్తూ, ప్రజలతో మమేకమవుతూ తమ బలాన్ని ప్రదర్శించే ప్రయత్నాలు సాగుతున్నాయి.కాంగ్రెస్ పార్టీకి అవకాశాలెంతఃరాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి వర్ధన్నపేట మున్సిపాలిటీలో గెలుపు అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.



2 లో..

## మున్సిపాలిటీ సమరానికి పార్టీల

# కసరత్తు షురూ



## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి దర్శనం కల్పించాలి



3

## కర్రెగుట్టపై తొలి భద్రతా క్యాంపు ఏర్పాటు

**మావోయిస్టులపై ఒత్తిడి పెంచుతున్న సాయుధ బలగాలు - దగ్గర పడుతున్న డెడ్ లైన్**

**వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసే దిశగా కేంద్రం కీలక అడుగు**

**తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విస్తరించిన కీకారణ్యంపై భద్రతా బలగాల పాగా**

3 లో..

ఏటూర్ నాగారం జనవరి 20 ప్రజా జ్యోతి : మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదాన్ని లేకుండా చేస్తామని చెబుతున్న కేంద్రం ఆ దిశలో మరో కీలక అడుగు ముందుకు వేసింది.మావోయిస్టులకు చెక్ పెట్టేందుకు తెలంగాణ - ఛత్తీస్ గడ్ రాష్ట్రాల్లో విస్తరించిన కీకారణ్యంపై భద్రతా యంత్రాంగం పాగా వేసిందిములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పాముసూరు గుట్టపై (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) ను ఏర్పాటు చేసిందికేంద్ర సాయుధ బలగాలతో ...



# మున్సిపాలిటీ సమరానికి పార్టీల కసరత్తు షురూ

### ఆశావాహుల్లో అర్హులైన అభ్యర్థుల ఎంపికపై పార్టీల దృష్టి



**వర్ధన్నపేట జనవరి 20, ప్రజా జ్యోతి :** మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికల్లో భాగంగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో పార్టీలు అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముమ్మరం చేశాయి. అభ్యర్థుల ఎంపిక గెలుపు వ్యూహాలు రూపొందించే దిశగా అడుగులు వేస్తున్నాయి. వార్డులు వారీగా ఎవరికి టికెట్ ఇస్తే విజయ అవకాశాలుంటాయో ముఖ్య నాయకులు సమాలోచనలు జరుపుతున్నారు. నిన్నటి వరకు బరిలో మేమంటే మేమంటూ ఆశించే నాయకులంతా రిజర్వేషన్లు రాకపోయే సరికి కాస్త నిరుత్సాహపడుతున్నారు. మరోవైపు గెలుపు గుర్రాలకి టికెట్లు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రధాన పార్టీలు దూకుడు పెంచుతున్నాయి. రిజర్వేషన్లు ఖరారు అనంతరం అర్హులైన వారికోసం వడపోతకు సిద్ధమవుతున్నాయి. ఆర్థికంగా, బలంగా ఉన్న వారితో పాటు ప్రజల్లో గుర్తింపు ఉన్నవారికి టికెట్ ఇవ్వాలని యోచిస్తున్నాయి. ఇందుకోసం సర్వేల ద్వారా గుర్తించి, ఎవరు మెరుగ్గా ఉంటే వారికి బి ఫాం ఇవ్వాలని చూస్తున్నాయి. వర్ధన్నపేట మున్సిపాలిటీ రాజకీయాలు రోజురోజుకు వేడెక్కుతున్నాయి. రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని అధికార పార్టీ టికెట్ కోసం ఆశావాహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. వార్డు స్థాయి నుంచి మండల స్థాయి వరకు నేతల చుట్టూ తిరుగుతూ, పార్టీ పెద్దలను కలుస్తూ, ప్రజలతో మమేకమవుతూ తమ బలాన్ని ప్రదర్శించే ప్రయత్నాలు సాగుతున్నాయి. **కాంగ్రెస్ పార్టీకి అవకాశాలెంత:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి వర్ధన్నపేట మున్సిపాలిటీలో గెలుపు అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, ప్రభుత్వ నిర్ణయాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లో కొంతమేర సానుకూలతను తీసుకొచ్చాయని విశ్లేషకులు అంటున్నారు. అయితే టికెట్ల ఎంపికలో సరైన వ్యూహం పాటించకపోతే అంతర్గత విభేదాలు నష్టంగా మారే అవకాశం కూడా ఉందని అంటున్నారు. **టీఆరచవతీతీచస్ (బీఆర్?ఎస్) వ్యూహం ఏమిటి:** మునుపటి పాలక పార్టీ అయిన బిఆరచవతీతీచస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) కూడా వర్ధన్నపేట మున్సిపాలిటీలో గట్టి పోటీ ఇవ్వాలని చూస్తోంది. పార్టీకి ఉన్న పాత కేడర్, స్థానికంగా పనిచేసిన నాయకుల బలం ఇంకా పూర్తిగా తగ్గలేదని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. అయితే ఇటీవల జరిగిన రాజకీయ మార్పుల ప్రభావం పార్టీపై ఎంతవరకు పడిందన్నది ఎన్నికల ఫలితాల్లోనే తేలనుంది. **బీజేపీకి ప్రజల అవకాశం ఇస్తారా:** బీజేపీ కూడా మున్సిపాలిటీపై ఆశలు పెట్టుకుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీగా తమ గుర్తింపును పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. అయితే స్థానిక స్థాయిలో బలమైన నాయకత్వం, ప్రజలతో నేరుగా అనుసంధానం లేకపోతే పెద్ద విజయాన్ని సాధించడం కష్టమేనని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. **చైర్మన్ పదవి ఎవరికీ:** వర్ధన్నపేట మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఎవరిని వరించనుంచనుందనే అంశంపై ఇప్పటికే చర్చలు మొదలయ్యాయి. ఏ పార్టీకి మెజారిటీ వస్తుందన్నదానిపై ఈ పదవి ఆధారపడి ఉండగా, అధికార పార్టీ తరఫున అనుభవం ఉన్న నేతకే అవకాశం ఉంటుందన్న ప్రచారం సాగుతోంది. అయితే తుది నిర్ణయం ఎన్నికల ఫలితాల అనంతరమే స్పష్టమవుతుంది. **ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు పాత్ర:** వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు టికెట్ ఎంపికలో కీలక పాత్ర పోషించే అవకాశముంది. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే ప్రాధాన్యం ఇవ్వాలనే అభిప్రాయంతో ఆయన ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అదే సమయంలో ప్రజల్లో మంచి గుర్తింపు ఉన్న కొత్త ముఖాలకూ అవకాశం ఇవ్వాలనే ఆలోచన కూడా ఉందని సమాచారం. **పాతవారికా కొత్తవారికా:** పార్టీ కోసం ఏళ్లుగా పనిచేసిన నాయకులకు టికెట్లు దక్కాలన్న డిమాండ్ ఒకవైపు, ప్రజాదరణ ఉన్న కొత్త అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలన్న అభిప్రాయం మరోవైపు వినిపిస్తోంది. ఈ రెండింటి మధ్య సమతుల్యత పాటించగలిగితేనే పార్టీకి మేలు జరుగుతుందన్నది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. మొత్తంగా, వర్ధన్నపేట మున్సిపాలిటీ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. అధికార పార్టీతో పాటు ప్రతిపక్షాలు కూడా పూర్తి స్థాయిలో సిద్ధమవుతుండటంతో రాబోయే ఎన్నికలు ఉత్కంఠభరితంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.




## నర్సంపేట బిఆరచవతీతీచస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ గా తక్కల్లపల్లి రవీందర్ రావు



**నర్సంపేట జనవరి 20 (ప్రజా జ్యోతి):** నర్సంపేట మాజీ శాసనసభ్యులు,నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి కి కృతజ్ఞతలతో.నాపై నమ్మకంతో నన్ను నర్సంపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ గా కేటీఆర్ ఆదేశాల మేరకు నియమించిన మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి కి నర్సంపేట నియోజకవర్గ బిఆరచవతీతీచస్ పార్టీ కుటుంబ సభ్యులకు, నాయకులకు కార్యకర్తలకు, నా యొక్క హృదయపూర్వక కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

## గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### సర్పంచ్ రాపాక పద్మ ప్రశాంత్

**రాయపర్తి జనవరి 20 ప్రజా జ్యోతి:** గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తు గ్రామ సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తున్న గ్రామ సర్పంచ్ రాపాక పద్మ ప్రశాంత్. మంగళవారం మండలంలోనికాట్రపల్లి గ్రామంలో అంగడి ప్రాంగణంలో వాటర్ ట్యాంక్ వద్ద గత కొన్ని సంవత్సరాలుగా వాటర్ గేట్ వాల్స్ మరియు ఎయిర్ ప్రెషర్లు నిరుపయోగంగా ఉన్న



బోర్ మోటార్లు పనిచేయకపోవడానికి గల కారణాలు తెలుసుకొని వెనువెంటనే మరమతు పనులు చేయించడం జరిగింది. గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలు పెంచే దిశగా అడుగులు

### - పాఠశాల విద్యార్థులకు హౌజ్ సిస్టమ్ అమలు



**వాజేడు, జనవరి 20, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి గ్రామంలో గల ఎంపియుపిఎస్ పాఠశాల యందు విద్యార్థులలో పాఠశాలస్థాయి నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హౌస్ సిస్టమ్, స్టూడెంట్ కౌన్సిల్ కార్యక్రమాన్ని ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మంగళవారం ప్రారంభించారు. పాఠశాలలోని విద్యార్థులను నాలుగు హౌజ్ లుగా విభజించి వాటికి ప్రత్యేక రంగుల గుర్తింపుతో ప్రముఖులు రెడ్ హౌజ్ – అబ్దుల్ కలాం, గ్రీన్ – శకుంతలా దేవి, బ్లూ – సివి రామన్, ఎల్లో రవీంద్రనాథ్ ఠాగూర్ హౌజ్ ల పేర్లతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ హౌస్ సిస్టమ్ ద్వారా విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవాడతాయని, పాఠశాలలో జరిగే ఉదయం ప్రార్థన, మధ్యాహ్నం భోజన పథకం అమలు పర్యవేక్షణ, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడంతో పాటు తల్లిదండ్రులు సమావేశాలకు హాజరయ్యేల ప్రోత్సహించడం, క్రీడలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించడం వంటి బాధ్యతలు, వివిధ కమిటీల బాధ్యతల గురించి విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు. అలాగే జనవరి 26 రిపబ్లిక్ డే రోజుని పురస్కరించుకొని పాఠశాల యందు విద్యార్థులకు వివిధ క్రీడాంశాలలో క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఏపీ కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయుడు బి.గిరి ప్రసాద్, ఉపాధ్యాయులు డి.నాగార్జున, రాజు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ జనరల్ సెక్రెటరీ కందికొండ శ్రీనివాస్ పార్టీకి రాజీనామా

### పెద్ది ఆధ్వర్యంలో బిఆరచవతీతీచస్ లో చేరికలు

**నర్సంపేట జనవరి 20 (ప్రజా జ్యోతి):** నర్సంపేట భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన బీజేపీ పట్టణ జనరల్ సెక్రటరీ కందికొండ శ్రీనివాస్, పార్టీనాయకులు,కార్యకర్తలు సర్వాపురం,5 వ వార్డు నుంచి భారీగా బిఆరచవతీతీచస్ పార్టీలోకి చేరికలు నర్సంపేట మున్సిపాలిటీలోని ఐదవ వార్డుకు చెందిన బిజెపి పార్టీ జనరల్ సెక్రెటరీ కందికొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ నాయకులు,కార్యకర్తలు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆరచవతీతీచస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న మున్సిపాలిటీ ఎన్నికలలో బిఆరచవతీతీచస్ పార్టీని గెలిపించాడానికి పట్టణ ప్రజలు, కులాలకు మతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకమై ఐక్యతతో బిఆరచవతీతీచస్ పార్టీ గెలుపును కోరుతూనారు. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న బిజెపి కాంగ్రెస్ రెండు పార్టీలు తెలంగాణ ప్రజలను మోసం చేసిన పార్టీలే రెండు జాతీయ పార్టీలు అమలు కాని హామీలు ఇచ్చి తెలంగాణలో ఓట్లు వేయించుకొని ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసినవారే. ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, జిల్లా నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ ప్రధాన కార్యదర్శి, మాజీ కౌన్సిలర్, వార్డు అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# కర్రెగుట్టపై తొలి భద్రతా క్యాంపు ఏర్పాటు

**మావోయిస్టులపై ఒత్తిడి పెంచుతున్న సాయుధ బలగాలు - దగ్గర పడుతున్న డెడ్ లైన్**

**వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసే దిశగా కేంద్రం కీలక అడుగు**

**తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో విస్తరించిన కీకారణ్యంపై భద్రతా బలగాల పాగా.**

**ఏటూర్ నాగారం జనవరి 20 ప్రజా జ్యోతి :** మార్చి నాటికి వామపక్ష తీవ్రవాదాన్ని లేకుండా చేస్తామని చెబుతున్న కేంద్రం ఆ దిశలో మరో కీలక అడుగు ముందుకు వేసింది.మావోయిస్టులకు చెక్ పెట్టేందుకు తెలంగాణ – ఛత్తీస్ గడ్ రాష్ట్రాల్లో విస్తరించిన కీకారణ్యంపై భద్రతా యంత్రాంగం పాగా వేసిందిములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పామునూరు గుట్టపై (ఫార్వర్డ్ ఆపరేటింగ్ బేస్) ను ఏర్పాటు చేసిందికేంద్ర సాయుధ బలగాలతో కూడిన యూనిట్ ను మంగళవారం అధికారికంగా ప్రారంభించేందుకు సర్వం సిద్ధమైంది.**కర్రెగుట్టపై తొలి భద్రతా క్యాంపు** :ఎత్తయిన కొండలతో క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులున్న కర్రెగుట్టలపై తొలి క్యాంపును ఏర్పాటు చేశారుఛత్తీస్ గడ్ లోని అబూజ్ మడ్ తో పాటు తెలంగాణలోని ఈ గుట్టలను మావోయిస్టు అగ్రనేతలు, దళాలు స్థావరంగా చేసుకుని కొన్ని సంవత్సరాలుగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి.ఈ పరిస్థితుల్లో ఏర్పాటు చేయనున్న క్యాంపు కీలకం కానుందని కేంద్రం భావిస్తోందిములుగు జిల్లాలోని వాజేడు మండలం మురుమూరులోఇప్పటికేఎఫచవతీతీచబినినిర్వహిస్తున్నారు.రాష్ట్రానికి ఆనుకొని ఉన్న ఛత్తీస్ గడ్ బీజాపూర్ జిల్లాలో ఇప్పటికే నంబి, గల్గం, గుంజపర్తి, తడపల, పూజారి కాంకేర్ ప్రాంతాల్లో బేస్ క్యాంపులు కొనసాగుతున్నాయి**ఖాళీ అవుతున్న దండకారణ్యం** :ఆపరేషన్ కగార్ తో మావోయిస్టులపై గురిపెట్టిన కేంద్ర బలగాలు దూకుడును పెంచి లొంగుబాట్లను ప్రోత్సహిస్తూనే వేట కొనసాగిస్తున్నాయి.తాజాగా కర్రెగుట్టలతో మిళితమై ఉన్న ఛత్తీస్ గడ్ లోని నేషనల్ పార్కు ఏరియాలో తాజాగా జరిగిన ఎన్కౌంటర్లలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారుఇప్పటికే ఛత్తీస్ గడ్ తో పాటు తెలంగాణకు చెందిన (జయశంకర్, ములుగు, వరంగల్, పెద్దపల్లి), బికే ఏ ఎస్ ఆర్(భద్రాద్రి – అల్లూరి సీతారామరాజు), డివిజన్ కమిటీలకు చెందిన కీలక మావోయిస్టులు, రాష్ట్ర కమిటీ సభ్యులు లొంగిపోయారు పి ఎల్ జి ఏ కీలక నేత హిడ్మా ఎన్కౌంటర్లో బలైన విషయం తెలిసిందేకొద్దికొద్దిగా ఖాళీ అవుతున్న దండకారణ్యాన్ని త్వరలోనే నక్సల్ విముక్తి ప్రాంతంగా ప్రకటించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు సమాచారం**9 కిలోమీటర్ల రహదారి**:కీకారణ్యంలోని పామునూరు గుట్టపై ఏర్పాటు చేసిన ఎఫచవతీతీచబి కి ప్రభుత్వం రోడ్డు మార్గాన్ని



కల్పించిందివాజేడు మండలం మురుమూరు గుట్ట నుంచి పామునూరు వరకు దాదాపు 9 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతంలో రోడ్డు నిర్మించారునెల రోజులకుపైగా శ్రమించిన అధికారులు అటవీశాఖ సమన్వయంతో అవసరమైన ప్రాంతాల్లో పనులను పూర్తి చేసినట్లు తెలుస్తోందిపామునూరు ఎఫచవతీతీచబి కీ సామగ్రి, నిత్యావసరాలు సమకూర్చేందుకు ఈ రోడ్డు ఉపయోగపడనుంది**మరో వేటకు సిద్ధం** :ప్రస్తుతం మావోయిస్టులకు ఉద్యమంలో కీలక నేతల్లో ఒకరైన సున్నం చంద్రయ్య ఏ మంగు ఏ పాపారావును భద్రతా దళాలు లక్ష్యంగా చేసుకున్నాయిసుక్మా జిల్లా నిమ్మలగూడెం గ్రామానికి చెందిన పాపారావు . డీకే ఎస్ జెడ్ సి ఎం నుంచి పశ్చిమ బస్తర్ డివిజన్ కు కార్యదర్శిగా ఎదిగాడుఛత్తీస్ గడ్ అడవుల్లో మావోయిస్టులు సంచరించే బీజాపూర్ జిల్లాలో ఇప్పటి వరకు యుద్ధ తంత్రాలలో ఆరితేరినవారు సుమారు వంద మందికి పైగా చురుకైన మావోయిస్టులు ఉన్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయివీరిలో పాపారావు అత్యంత కీలకమైన నాయకుడు అతడిని బంధించేందుకు బలగాలు ఉన్నతస్థాయి వ్యూహాలతో అడుగులు వేస్తున్నాయిదశాబ్దాలుగా మావోయిస్టులకు పెట్టని కోటగా మారిన బీజాపూర్ జిల్లాలో ఇతడు చురుగ్గా ఉన్నాడని, అనేక ప్రధాన దాడుల్లో సూత్రధారి అని చెబుతున్నాయికుత్రు – బెద్రే రోడ్డులో జరిగిన ఐఈడీ పేలుడుకు ప్లాన్ చేసింది పాపారావు అని పేర్కొంటున్నాయిఅనేక మంది జవాన్ల మృతికి కారకుడు అని స్పష్టం చేస్తున్నాయిఇతడిపై రూ. 50 లక్షల రివార్డు ప్రకటించారుప్రస్తుతం పాపారావుతో పాటు మరికొందరు నాయకులే లక్ష్యంగా భద్రతా దళాలు నిఘా సమాచారం సేకరిస్తున్నాయి

## పి.ఎం. శ్రీ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మాక్ పార్లమెంట్




**తరిగొప్పుల జనవరి 20 ప్రజాజ్యోతి :** మండల కేంద్రంలోని పి.ఎం. శ్రీ జెడ్పిహెచ్?ఎస్ పాఠశాలలో మాక్ పార్లమెంట్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పాలేపు విజయ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, మేధో నైపుణ్యాలు పెంపొందించాలనే లక్ష్యంతో పలు విద్యా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో విద్యార్థులు ఎంపీ, స్పీకర్, ప్రధాని, మంత్రుల పాత్రలు పోషిస్తూ పార్లమెంట్ కార్యకలాపాలను ప్రత్యక్షంగా అభినయించారు. దీని ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ, పాలనా విధానాలపై వారికి స్పష్టమైన అవగాహన ఏర్పడింది.అదేవిధంగా విద్యార్థుల భాషా పరిజ్ఞానం, సాధారణ జ్ఞానం పెంపొందించేందుకు స్పెల్?బీ మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ గుణాలు, సమాజంపై అవగాహన పెంచుతాయని తెలిపారు. చివరగా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని వినూత్న విద్యా కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సాంఘికశాస్త్ర ఉపాధ్యాయులు డి శ్రీనివాస్ పి కుమారస్వామి యూసఫ్ జోసఫ్ బేబీ పద్మ అమర్నాథ్ కవిత సుమలత రవి సంధ్య నరేందర్ మరియు విద్యార్థుల పాల్గొన్నారు




## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంచి దర్శనం కల్పించాలి

- **చూడాల్సిన గురుతర బాధ్యత మేడారం పూజారులు అభ్యుదయ యూత్ పోలీసులదే..**
- **ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్**
- **మేడారం వచ్చే భక్తులకు మంచి అనుభవాలను కలిగించాలని కోరిన జిల్లా ఎస్పీ**
- **మేడారం పూజారులు, అభ్యుదయ యూత్ తో ఆత్మీయ సమ్మేళనం**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**మేడారం మహా జాతరకు వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా ఎంతో దూరం నుండి వచ్చే భక్తులకు అద్భుతంగా అమ్మవార్ల దర్శనం జరిగి ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెళ్ళే విధంగా చూడాల్సిన గురుతర బాధ్యత పోలీసులతో పాటు మేడారం పూజారులు, అభ్యుదయ యువతపై ఉందని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ ఆకాంక్షించారు.ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల పూజారులు, అభ్యుదయ యూత్ సభ్యులతో ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకాన్ మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ మాట్లాడుతూ..మండమెలిగె పండుగ మొదలుకొని జాతర పూర్తయ్యేంతవరకు లక్షలలో భక్తులు తరలి వస్తారని,అను నిత్యం భక్తుల రక్షణ కోసం పాటుపడుతున్న పోలీస్ యంత్రాంగానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదేవిధంగా మేడారం జాతర సమయంలో పూజారులు, అభ్యుదయ యూత్ ఎదుర్కొనే సమస్యలపై కూడా చర్చించి, సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీఇచ్చారు.ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్,పసర సీఐ దయాకర్,ఎస్బి ఇన్స్పెక్టర్ శంకర్,మేడారం ఎస్సై కమలాకర్,మేడారం పూజారులు,అభ్యుదయ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయం

**సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్**



**నెక్కొండ, జనవరి 20 (ప్రజా జ్యోతి)** :నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ మొదటి గ్రామసభ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై గ్రామస్తులతో చర్చించారు. ముఖ్యంగా గ్రామంలో ప్రమాదకరంగా మారిన కుక్కల బెడదను నివారించాలని ప్రజలు కోరగా, సర్పంచ్ సానుకూలంగా స్పందించారు.బుధవారం నుంచి గ్రామంలో కుక్కలను పట్టించే కార్యక్రమం చేపడతామని, వాటిని సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలిస్తామని సర్పంచ్ ప్రకటించారు.కోతుల సమస్య నివారణకు దాతల సహకారంతో దశలవారీగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామసభలో పాల్గొన్న నెక్కొండ ఎస్సై మహేందర్, గ్రామ ప్రజల రక్షణ కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో పోలీసు శాఖ పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు.వివిధ శాఖల అధికారులు పాల్గొన్న ఈ సభలో, ఆయా విభాగాలకు సంబంధించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సర్పంచ్ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, ఎస్సై మహేందర్, ఉప సర్పంచ్ సింగం శ్రావణి, పంచాయతీ ఈవో సదానందం, వార్డు సభ్యులు, హైస్కూల్ హెచచవతీతీచం శ్రీదేవి, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. తమ దృష్టికి సమస్యలను తీసుకువచ్చిన గ్రామ ప్రజలకు సర్పంచ్ హరిప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు ఎంతో మేలు



**సంగెం,జనవరి20(ప్రజాజ్యోతి):**
పేదల ఆరోగ్య పరిరక్షణకు గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలతో ప్రజలకు మేలు జరుగుతుందని గవిచర్ల సర్పంచ్ భాషిపాక సదయ్య అన్నారు.మంగళవారం రోజున మండలంలోని గవిచర్ల గ్రామంలో గ్రేస్ గెట్ వే సంస్థ వారి ట్రినిటి బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ రేవ.సిహెచ్ డేవిడ్,టీబీసీ యూత్ సహకారంతో డాక్టర్ అమృత వర్షిని బ్రదర్ ఎ.జీవన్ జెవీఆర్ మచిలీపట్నం పాస్టర్ జి ప్రభుదాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ భాషిపాక సదయ్య హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలు జరుగుతున్న సమయంలో ప్రజలు వచ్చి పరీక్షలు చేసుకోవాలని,దీనివల్ల శరీరంలో రుగ్మతలు అంటే తెలుస్తాయని వాటిని ఎలా అధిగమించాలో డాక్టర్ తెలియజేస్తారని అన్నారు.ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.పేదలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.క్షణం తీరిక లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించే డాక్టర్ల బృందం ఉచిత వైద్య శిబిరానికి తరలివచ్చి సామాన్య ప్రజలకు సేవలు చేయడమే కాక మందులు కూడా ఉచితంగా వీరి సేవలు ఎన్నటికీ మరువలేమని వైద్య బృందాన్ని అభినందించారు.ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు.అనంతరం అమృత వర్షిని మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని అన్నారు.ఈ సందర్భంగా 345 మంది రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుమ్మడి సంపత్,వార్డు మెంబర్లు రాధిక భాస్కర్,భాషిపాక అశోక్,ముప్పు రాధిక రమేష్,శ్రావణి హరీష్,టీబీసీ యూత్ కమిటీ అధ్యక్షులు భాషిపాక స్టీఫెన్ పాల్,కార్యదర్శి నాగేష్,ఉపాధ్యక్షులు రమేష్ బాబు,ట్రెసరరి ప్రశాంత్,సతీష్,చిర్ర సోలోమోన్,యూత్ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో వస్తువులు దగ్ధం

**సంగెం,జనవరి20(ప్రజాజ్యోతి):**
విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇంట్లోని వస్తువులు దగ్ధమైన ఘటన మండలంలో చోటు చేసుకుంది.వివరాలకు వెళితే మండలంలోని గవిచర్ల గ్రామంలో ఎల్దొండ ఏలియాకు చెందిన ఇంట్లోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి.ఈ ఘటనలో ఆస్తి నష్టం సంభవించింది.మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి పక్కనే ఉన్న వాషింగ్ మిషిన్,బట్టలకు వ్యాపించాయి.దాదాపు 40 వేల విలువైన వస్తువులు కాలీ బూడిద అయ్యాయని బాధితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.తమను ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకుంటున్నారు.మంటలు దగ్ధమైనప్పుడు ఇంట్లోనే సిలిండర్లు ఉండడం,సమయానికి స్థానికులు రావడం ఆలస్య మై ఉంటే సిలిండర్ తో పాటు ఇంటి పక్కనే రెండు గడ్డివాములు అంటుకొని పక్కనున్న ఇండ్లు కాలిపోయే అవకాశం ఉంది అని స్థానికులు తెలిపారు.స్థానికులు వెంటనే స్పందించి నీళ్లు చల్లడంతో మంటలు చల్లారడంతో ఊపిరి పీల్చుకున్నారు.



# తహసిల్దార్ కుటుంబాన్ని పరామర్శించిన మారుజోడు రాంబాబు

**రఘునాథపల్లి జనవరి 20 (ప్రజాజ్యోతి):**
రఘునాథపల్లి తహసిల్దార్ లంక ఫణి కిషోర్ మాతృమూర్తి లంక నగరాజకుమారి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న జనగామ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు తాసిల్దార్ పరామర్శించి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియపరిచారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేష్, గొరిగె రవి, లోనే శ్రవణ్ కుమార్, కొమ్ము రాజు, సిద్ధులు తదితరులు ఉన్నారు.



# అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ల పట్టివేత

**-రెండు టిప్పర్లను సిజ్ చేసి డ్రైవర్ల పై కేసు నమోదు**

**-అక్రమంగా మొరం మట్టిని ఇసుకను కానీ,తరలించినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటా-ఎస్సై వంశీకృష్ణ**

**సంగెం,జనవరి20(ప్రజాజ్యోతి):**
మండలంలోని తిమ్మాపురం గ్రామంలో అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లను మంగళవారం రోజున తెల్లవారుజామున స్థానిక ఎస్సై వంశీకృష్ణ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్నటువంటి రెండు టిప్పర్లను పట్టుకున్నారు.ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ..మట్టిని అక్రమంగా తరలిస్తున్న వారి పై పూర్తి విచారణ జరిపి రెండు టిప్పర్లు డ్రైవర్ల పై ఎఫచవతీతీచఆర్ కేసు నమోదు చేసి టిప్పర్లను సిజ్ చేశామని తెలిపారు.దొంగ దారిన ఎవరైనా అక్రమంగా మట్టి గాని,ఇసుకను కానీ,తరలించినట్లయితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వంశీకృష్ణ హెచ్చరించారు.ఎస్సై వెంట కానిస్టేబుల్ శ్రవణ్ కుమార్ ఉన్నారు.



# అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి

**వెంకటాపూర్ జనవరి 20 (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం రామానుజాపూర్ గ్రామానికి చెందిన భీమనేని ఓదెలు(75)అనే వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు.ఎస్సై చల్లా రాజు తెలిపిన వివరాల ప్రకారం..ఓదెలుకు నలుగురు కుమారులు కాగా ఈనెల 14న నుండి ఇంట్లో కనబడటం లేదని 18న పెద్ద కొడుకు భీమనేని లాల్ బహదూర్ ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు.కుమారులు వారి సమీప బంధువులు,ఇతర ప్రాంతాల్లో వెతికిన కనిపించలేదు.కాగా ఈరోజు ఓదెలు ఇంటి ముందు ఉన్నటువంటి పశు వుల పాకలో మరణించిన స్థితిలో కనిపించాడు.దీంతో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిచేసి ములుగు జిల్లా హాస్పిటల్ నుండి డాక్టర్లను పిలిపించి సంఘటన స్థలంలోనే పోస్టు మార్టం నిర్వహించడం జరిగిందని అన్నారు.మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని ఎస్సై తెలిపారు.



# చెన్నారావుపేట తహసీల్దార్ కార్యాలయంలో లైసెన్స్‌డ్ సర్వేయర్లు చేరిక

**తహసీల్దార్ సమక్షంలో 14 మంది లైసెన్స్?డ్ సర్వేయర్లు విధుల్లో చేరిక**

**చెన్నారావుపేట జనవరి 20 (ప్రజా జ్యోతి):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి పథకాన్ని క్షేత్రస్థాయిలో పటిష్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శిక్షణ పూర్తి చేసుకున్న 14 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు మంగళవారం చెన్నారావుపేట తహసీల్దార్ కార్యాలయంలో విధుల్లో చేరారు.తహసీల్దార్ దిలావర్ మొహమ్మద్ ఆబిద్ అలీ సమక్షంలో వీరంతా రిపోర్ట్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. భూ సర్వే ప్రక్రియను వేగవంతం చేసేందుకు, భూ రికార్డుల ప్రక్షాళనలో పారదర్శకతను పెంచేందుకు ఈ కొత్త సర్వేయర్ల నియామకం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు, భూ యజమానులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సర్వే పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆయన సర్వేయర్లకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# వృద్ధుడికి సహాయం అందజేత

**వరంగల్ సిటీ, జనవరి 20(ప్రజాజ్యోతి):**
సనాతన హిందూ సేవా సమితి బాధ్యులు ఎటువంటి ఆసరా లేని వృద్ధుడికి సహాయం అందజేశారు. వారి 152 వ సేవా కార్యక్రమంలో భాగంగా ఎటువంటి ఆధారం లేక ఆరోగ్య సమస్యలు మరియు ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న నగరంలోని ఖిలా వరంగల్ మధ్యకోట కు చెందిన వృద్ధుడు పోశాల కృష్ణమూర్తి కి మంగళవారం రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందించారు. ఈ సేవా కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, అధ్యక్షుడు మిట్టపెల్లి వేణు, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు బడుగు రాము, గంగిడి ధర్మారెడ్డి, బైరిశెట్టి కార్తీక్, పెరుమాండ్ల శ్రవణ్, నగునూరి సంతోష్, పేర్న భరత్, తాళ్లపెల్లి రమేష్ పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్య అందరికి అందాలి ప్రేరణ ను కొనసాగించండి

**-పదవ తరగతి పరీక్షలకు పక్కగా యాక్షన్ ప్లాన్-దిక్సూచి పిరియడ్ లను సమర్థవంతం గా నిర్వహించాలి**

**-మెనూ ప్రకారం భోజనం పెట్టాలి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, జనవరి 20 ( ప్రజాజ్యోతి ) :** పదవ తరగతి పరీక్షలకు పక్కగా యాక్షన్ ప్లాన్ చేయాలని, దిక్సూచి పిరియడ్ లను సమర్థవంతం గా నిర్వహించాలని, మెనూ ప్రకారం భోజనం పెట్టాలని , జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టరెట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో విద్యాశాఖ సమీక్షా సమావేశంలో భాగంగా విజయోస్తు 2.0 నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ ఎస్ సి యాక్షన్ ప్లాన్, స్పెషల్ క్లాస్సేస్, ఎఫ్.ఎల్.ఎస్ సర్వే, దిక్సూచి ఆచరణ, ఎఫ్.ఎల్. ఎస్ మాక్ టెస్ట్, ఎంఈఓ ల, హెచవతీచం ల పాఠశాల సందర్శనలు, అభ్యాసదీపికల పంపిణి, ఎఫ్ ఆర్ ఎస్ హాజరు, అపార్, ప్యానెల్ ఇన్స్పెక్షన్ టీమ్స్, ఇతర బోధన, బోధనేతర అంశాల మీద కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , అదనపు కలెక్టర్, జిల్లా విద్య శాఖ అధికారి పింకేష్ కుమార్ తో కలిసి క్షుణ్ణంగా రివ్యూ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ఈ సారి ఎసచవతీతీచస్సి ఫలితాల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని, పీఎం పోషణ కార్యక్రమంలో మన కార్యక్రమం డేటా అప్లోడ్ చేసి ప్రథమ స్థానంలో ఉంచాలని, విద్యార్థులు ఏఏ విషయాల్లో వెనుకబడి ఉన్నారో వాటి మీద ప్రత్యేక శ్రద్ధ చూపాలని, ప్రభుత్వ ప్రైవేట్ లో చదువుతున్న అర్హతగల అందరికి ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ అందేలా చూడాలని ఆదేశించారు. వారవారం బృంద సమావేశం ఏర్పాటు చేసుకొని విద్యార్థుల, పాఠశాల, జిల్లా స్థితి మెరుగు పరచాలని సూచించారు. రానున్న 40 రోజులు కీలకమని ఒక్క ఎసచవతీతీచస్సి విద్యార్థి కూడా పాఠశాలకి గైరుహాజరు కాకూడదని, ఈ 40 రోజులని ఈ సారి పరీక్షల టైం టేబుల్ లో వచ్చిన సమయం ఎలా వినియోగించాలనే విషయంలో దిశానిర్దేశం చేశారు. దిక్సూచి అనే ప్రత్యేక కార్యక్రమం మన జిల్లాలో ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమమని ఇది కేవలం పాఠశాలకు పరిమితం అయ్యే కార్యక్రమం కాదని, విద్యార్థుల మొత్తం మూర్తిమాత్వాన్ని వికసించే విధంగా, సమాజంలో ప్రభావవంతమైన వ్యక్తులుగా ఎదిగేదిగా చేసేదని, ఈ పిరియడ్ లను సమర్థవంతం గా నిర్వహించాలన్నారు. పాఠశాలలకు కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లను ఆహ్వానించాలని, విద్యార్థులు పాఠశాల అభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేయాలన్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం పెద్ద మొత్తం లో నిధులని కేటాయిస్తుందని, అందుకు తగ్గట్టు గా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేయాలనీ విద్యార్థులకు ఇబ్బంది కలిగితే సహించేది లేదని హెచ్చరించారు. అదనపు కలెక్టర్, విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎఫ్ ఆర్ ఎస్ స్థాయి పెంచాలన్నారు. సి.డి స్థాయి లో ఉన్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, పిల్లలని ఉపాధ్యాయులను కేటాయించి మానిటరింగ్ చెయ్యాలని, సహ విద్యార్థుల సహాయంతో వెనుకబడిన విద్యార్థుల పురోగతి అయ్యేలా చూడాలన్నారు. ఎస్ ఏ 2 ఫలితాలు విశ్లేషణ చేస్తూ, ఏ అంశాల్లో ఎంత మంది విద్యార్థులు వెనుకబడి వున్నారు వారి పురోగతికి ఏమి చర్యలు చేపడుతున్నారో అడిగి తెలుసుకుని తగు సూచనలు చేశారు. సమృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎర్ర గొల్ల పహాడ్ గణిత ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు పాల్గొని బహుమతి పొందగా ఈ సందర్భంగా వారిని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రతి ఉపాధ్యాయుడు అవకాశము లభించినపుడు వివిధ స్థాయిలలో తమ ప్రతిభ నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తేజస్వి , విద్యాశాఖఏడి. సత్యనారాయణ మూర్తి , ఏఎంఒ శ్రీనివాస్ , సీఎంఒ నాగరాజు , ఏసీజీ రవి కుమార్, డిసిఈబి సెక్రటరీ చంద్ర భాను , ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు, ఆదర్శ పాఠశాలల, ఆవాస పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# పద్మశాలీల జీవన విధానంను మార్చుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,జనవరి 20.** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోనే పద్మశాలీల జీవన విధానంను మార్చుటకు కృషి చేస్తుందని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నూతన సంవత్సరం 2026 క్యాలెండర్ను ఆవిష్కరించడంతో పాటు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యులు, ఉప సర్పంచ్, సర్పంచ్ గా గెలుపొందిన పద్మశాలి కులస్తులను శాలువా కప్పి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ దుస్సాశివ శంకర్, రాష్ట్ర కనీస వేతన అమలు కమిటీ సభ్యులు బాసాని చంద్రప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల బాలరాజు తదితరులు హాజరయ్యారు. శ్రీ భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని జ్యోతి ప్రజలను చేశారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పద్మశాలీల బతుకులను మార్చడం కోసం వారి జీవన విధానాన్ని పెంపొందించడం కోసం సిరిసిల్లలో చీరలను తయారు చేసేందుకు ఆర్డర్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఇతర ప్రాంతాలకు నేతన్నలు వలస వెళ్లి బ్రతకకుండా ఉండడం కోసం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరిగిందన్నారు. అదేవిధంగా పేద పద్మశాలి కులస్తులకు పెన్షన్ అందడంతో పాటు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కు సహకరిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు, వల్లకాటి రాజకుమార్ మాట్లాడుతూ రాజకీయాల్లో పద్మశాలీల ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందని అంతేకాకుండా అన్ని రంగాలలో పద్మశాలి కులస్తులు రాణించాలని కోరారు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా గుర్తించబడిన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం లో పద్మశాలీలు అత్యధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకుంటున్నారు అని తెలిపారు. జిల్లాలోని 12 మండలాలకు చెందిన పద్మశాలీలు హాజరుకాగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎలగొండ రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జిల్లా కార్యవర్గం చే ప్రమాణ స్వీకారం చేయించారు. మండల అధ్యక్షులతో పాటు జిల్లా కార్యవర్గం కు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు బట్టు కర్ణాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి ఆడెపు సంపత్, ఉపాధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, పట్టణ అధ్యక్షులు శేఖర్ నాని, జిల్లా యూత్ అధ్యక్షులు సామల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి కూచన కిషన్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి సుమారు వందమంది పద్మశాలి కులస్తులు హాజరయ్యారు.

# కేటీపీపీ పటేల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

**ఫ్యామిలీ క్యాలెండర్ 2026 ఆవిష్కరణ**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 20:** గణపురం మండలం చెల్పూర్ కేటిపిపి కాన్ఫరెన్స్ హాల్లో పటేల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ క్యాలెండరు 2026 ఆవిష్కరణ అత్యంత ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెల్పూర్ సర్పంచ్ కావటి రజిత రవీందర్ పటేల్ కొత్త వెంకటేశ్వర్లు పటేల్ హాజరై పటేల్ కుటుంబాల ఐక్యత పరస్పర సహకారం అభినందనీయమని తెలిపారు. ఇలాంటి సంఘ కార్యక్రమాలు గ్రామ సామాజిక అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు భవిష్యత్తులో కూడా కేటీపీపీ పటేల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా కేటీపీపీ పటేల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పెంచాలా రాజు పటేల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శేషగిరి రావు పటేల్, కమిటీ సభ్యులు జగదీష్ పటేల్, కొత్త రాజేంద్ర పటేల్ ,సూర నరేందర్ పటేల్, సిలువేరు నరేందర్ పటేల్,ఉసికె రవీందర్ పటేల్ ,అల్లం రాజేందర్ పటేల్ ,కొండ శ్రీనివాస్ పటేల్, కట్ట శివరామకృష్ణ పటేల్ కృష్ణ పటేల్ బాసాని అశోక పటేల్ అలాగే మున్నూరు కాపు పటేల్ సంఘానికి చెందిన సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేశారు .

# సమ్మక్క సారలమ్మ మహా జాతర ను విజయవంతం చేయాలి

**మేడారం సర్పంచ్ పీరీల భారతి వెంకన్న .**

**ఏటూర్ నాగారం జనవరి 20 ప్రజా జ్యోతి :** మేడారం సమ్మక్క సారలమ్మ పూజారులు ఒ యూత్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా హాజరైన ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఈ సందర్భంగా మేడారం సర్పంచ్ భారతి – వెంకన్న మాట్లాడుతూ ఈ నెల 28 నుండి 31 వరకు జరిగే సమ్మక్క సారలమ్మ మహా జాతర ను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మేడారం సర్పంచ్ పీరీల భారతి – వెంకన్న నీ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క ప్రధాన పూజారి సిద్దబోయిన రానా రమేష్ , సిద్దబోయి న జనార్దన్ , సమ్మక్క – సారలమ్మ పూజారులు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తుది దశకు చేరుకున్న మేడారం జాతర పనులు

**- అన్ని పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి- అన్ని పనులకు అవసరమైన మెరుగులు దిద్దాలి**

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం మహా జాతరకు ఇంకా వారం రోజుల ఈసమయం మాత్రమే మిగిలి ఉన్నందున తుది దశకు చేరుకున్న అన్ని పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసి,అవసరమైన మెరుగులు దిద్దాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. మంగళవారం తాడ్వాయి మండలంలోని మేడారం హరిత హోటల్ లో జిల్లా కలెక్టర్ దివాకర,ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రాతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. భక్తులుఇ ఎక్కువగా ఇబ్బందులు పడే అంశాలైన తాగునీరు,మరుగు దొడ్లు వంటివి నిర్వహణ మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఇందుకోసం జంపన్నవాగులో నిరంతరం షిప్టుల వారీగా గజ ఈత గాళ్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా జాతర ప్రాంతంలోని కీలక ప్రాంతాల్లో ఫైర్? ఇంజిన్లను మోహరించాలని తెలిపారు. భక్తుల ఆరోగ్య పరిరక్షణకుఈ సంబంధించి టీటీడీ కళ్యాణ మండపం లో ఏర్పాటు చేసిన 50 పడకల ఆసుపత్రిలో నిపుణులైన వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్? సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులుఔ కలగకుండా మేడారం జాతరను సమర్థవంతంగా నిర్వహించినప్పుడే జాతర నిజంగా విజయవంత మైనదిగా భావించవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్? అధికారులను ఆదేశించారు. అంతకుముందు ఈ నెల 18న మేడారంలో నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్యక్రమాన్ని ఎలాంటి అంతరాయాలు లేకుండా విజయవంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను అభినందించారు. రాష్ట్ర చరిత్రలో హైదరాబాద్? వెలుపల నిర్వహించిన కేబినెట్? సమావేశాన్ని సైతం సమర్థవంతంగా, విజయ వంతంగా నిర్వహించడంలో జిల్లా యంత్రాంగం కీలక పాత్ర పోషించిందని ఆయన పేర్కొన్నారు. మారుమూల అటవీప్రాంతం మేడారంలో ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రశాంతంగా,సజావుగా నిర్వహించినందుకు అధికారులకు జిల్లా కలెక్టర్? ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇది జిల్లా యంత్రాంగం సమన్వయం, అంకితభావానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు,ఆర్డీఓ వెంకటేష్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డా సత్య శారద**



**వరంగల్ కలెక్టరేట్ జనవరి 20 (ప్రజా జ్యోతి):** జిల్లాలో మత్తు పదార్థాలు, మారక ద్రవ్యాల నిరోధకాన్ని సమిష్టి కృషిచేసి యువత విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని జిల్లా కలెక్టర్ డా సత్య శారద పేర్కొన్నారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ హాలులో మత్తు పదార్థాల నియంత్రణపై డిసిపి అంకిత్ కుమార్ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో మత్తు పదార్థాల నియంత్రణ పై ఆయా శాఖల సమన్వయ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్టమైన చర్యలతో మత్తు పదార్థాలకు అలవాటు పడితే కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. యువత చెడు వ్యసనాలకు గురి కాకుండా చూడాలని అన్నారు. విద్యా సంస్థల సమీపంలో కిరాణా షాపు ల వేదికగా గంజాయి ఇతర మత్తు పదార్థాల విక్రయించుటకు అనుమానస్పద ప్రాంతాలలో నిఘా వేసి తరచూ పెట్రోలింగ్ చేయాలని డీసీపీ కి పలు సూచనలు చేశారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కాలేజీలలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు గా విద్యార్థిని విద్యార్థినులను ఏర్పాటు చేసి వారిని తరచు కాలేజీ విద్యార్థుల ప్రవర్తన నియమాల్ని పసి గడుతూ ఏదైనా అనుమానం వచ్చినట్లయితే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇప్పించే లా చర్యలు తీసుకోవాల్సింది గా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ను ఆదేశించారు. జిల్లాలో మారు మూల ప్రాంతాల రైతులు వారు వేసే పంటలతో పాటు గంజాయిని పెంచకుండా ఏవైనా చర్యలు తీసుకునేందుకు తరచూ తనిఖీలు నిర్వహించి ఏదైనా అనుమామస్పదమైన రైతులు ఉన్నట్లు ఐతే కౌన్సిలింగ్ ఇప్పించాలనిజిల్లా వ్యవసాయ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నర్సంపేట ఆర్డిఓ లు, సుమ, ఉమారాణి, ఏసిపిలు మామునూర్ వెంకటేష్, ఏసీపీ నర్సంపేట రవీందర్ రెడ్డి, ఏసిపి వర్ధన్నపేట నర్సయ్య, జిల్లా వైద్యశాఖ అధికారి సాంబశివరావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సూపరింటెండెంట్ ను కలిసిన నూతన ల్యాబ్ టెక్నీషియన్స్



**భూపాలపల్లి టౌన్ ,ప్రజా జ్యోతి ,జనవరి 20.** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ నియామక పత్రాలను అందుకున్న ల్యాబ్ టెక్నీషియన్లు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో వీధిలోకి చేరారు. ఈ సందర్భంగా నూతన బాధ్యతలు తీసుకున్న ల్యాబ్ టెక్నీషియన్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్?ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ... పేద ప్రజలకు సేవలందించేందుకు ల్యాబ్ టెక్నీషియన్లు మెరుగైన సేవలను అందించాలని ల్యాబ్ టెక్నీషియన్లు కు సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి యాదగిరి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరత్నం, ఆర్.ఎం.ఓ రాజేష్ నూతన ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ కలెక్టరేట్ జనవరి 20 (ప్రజా జ్యోతి):** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహణకు వివిధ కార్యక్రమాల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో జాతీయ ఓటర్ల దినోత్సవం సంబంధించిన వివిధ కార్యక్రమాలను సమర్థ వంతంగా నిర్వహించాలన్నారు. స్కూల్స్ లో, కాలేజీలలో ఓటు ప్రాముఖ్యత పై వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయాలని,సీనియర్ సిటిజన్స్ గుర్తించి వారిని నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా సన్మానించాల ని, ఫ్లాష్ మాబ్ మానవహారం తో పాటు సాంస్కృతిక కళాజత బృందాలచే ఓటర్లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆరచవతీతీచ విజయలక్ష్మి జెడ్పిసిఓ రాంరెడ్డి ఆర్డీవోలు సుమ, ఉమా రాణిలు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ కలెక్టరేట్ జనవరి 20 (ప్రజా జ్యోతి) :** గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిసిపి అంకిత్ కుమార్ తో కలసి అన్ని శాఖల అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఖుష్ మహల్ వద్ద నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలను ఎలాంటి లోటు పాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయం తో పని చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి బింబిం చేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని, అగ్నిమాపక యంత్రాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఈ నెల 25 లోగా ప్రశంసా పత్రాలు సిద్ధం చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓలు సుమా, ఉమారాణి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీ జాతర కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహోన్నత నాయకురాలు మంత్రి సీతక్క

- సీతక్క నిఖార్సైన ఆదివాసీ నాయకురాలు-ఆదివాసీ మహిళ సీతక్క స్వతంత్రంగా ఎదిగిన నాయకురాలు
- గౌరవానికి అవమానానికి తేడా కూడా తెలియని నాయకులు మతి భ్రమించి కారు కూతలు కూస్తున్నారు
- సీతక్క పై అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు -ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి



**ఏటూర్ నాగారం జనవరి 20 ప్రజా జ్యోతి :** సంప్రదాయాలతో విరాజిల్లుతున్న మేడారం సమ్మక్క – సారలమ్మ జాతర ప్రాంగణంలో శాశ్వత పనుల నిర్మాణం జరిపితే ఓర్చుకోలేని దొంగ నాయకుల్లారా ఖబర్దార్ అంటూ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటి రేగ కళ్యాణి హెచ్చరించారు. మంగళ వారం మేడారం జాతర లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూసీతక్క అంటేనే గౌరవానికి ప్రతీక.ఆదివాసీ కుంభమేళాను ఒంటిచేత్తో విజయవంతం చేస్తూ తన భుజాల మీద వేసుకుని మరి అత్యంత ప్రతిష్టాత్మకంగా మేడారం జాతర నిర్వహిస్తుంటే ఓర్చుకోలేని నాయకులు బి.ఆర్.ఎస్.నాయకులు.మన ఇంటికి వచ్చిన అతిథులకు గౌరవం ఇవ్వడం కూడా తప్పు అంటున్న అతిథి మర్యాద లేని వ్యక్తులు ప్రతి పక్ష నాయకులు.మన ఆదివాసి జాతరకు సతీసమేతంగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గానికి గౌరవం ఇచ్చిన వ్యక్తి సీతక్క .గౌరవానికి, అవమానానికి తేడా తెలియని వ్యక్తులు కూడా సీతక్క గురించి మాట్లాడడమే.సీతక్క అధికారం కోసం కానీ, ఆదివాసీ అస్తిత్వం కోసం కానీ ఏనాడు రాజి పడని వ్యక్తి.కొందరు వ్యక్తులు అధికారం కోసం అధికార పార్టీలో చేరి పదవులు అనుభవించి, పదవులు పోయేసరికి సీతక్క ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు.వారికి ప్రజా సమస్యలు అవసరం లేదు, ములుగు నియోజకవర్గ అభివృద్ధి అవసరం లేదు.నిరంతరం సీతక్క ని విమర్శించడమే పనిగా పెట్టుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు.ఆదివాసీ జాతరను అభివృద్ధి చేయడానికి వందల కోట్ల నిధులు మేడారంకు తెచ్చిన సీతక్క ఎక్కడ.పదవుల కోసం పాకులాడుతూ ఆదివాసీ జాతరను అవమానించిన కేసీఆర్ కాళ్ళ దగ్గర కూర్చున్న నాయకులు ఎక్కడ.చీ సిగ్గుండాలి నిజంగా ఆదివాసీ జాతిలో పుట్టి ఆదివాసీ జాతరకు రాకుండా అవమానపర్చిన వారి దగ్గర ఇంకా చేతులు కట్టుకుని నిలబడడానికి.ఆదివాసీ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్న కూడా రాజకీయ లబ్ధి కోసం, పదవుల కోసం జాతి గౌరవాన్ని తాకట్టు పెట్టిన నాయకులు కూడా నేడు సీతక్క గురించి మాట్లాడుతున్నారు.సిగ్గుండాలి కొందరు వెధవలకు, సామాజిక మాధ్యమాల్లో ఏది పడితే అది రాస్తూ అసత్య ప్రచారాలకు తెర లేపుతున్నారు.సీతక్క నిఖార్సైన ఆదివాసి నాయకురాలుతన ఆదివాసీ జాతర కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మహోన్నత నాయకురాలు.అలాంటి సీతక్క ని జాతి ద్రోహులు కావాలని అవమానిస్తూ, అనుక్షణం సీతక్క పై అసత్య ఆరోపణలు చేయడమే వారి పని.ఇంకొక నాయకుడు వచ్చాడు చూడు అసలు కరోనా సమయంలో ఎక్కడికి పోయాడో తెలియదుబహుజన వాదంతో తెర మీదకు వచ్చి, దొరల కాళ్ళ దగ్గర పెంపుడు కుక్కగా మారిన నాయకుడు సీతక్క గురించి మాట్లాడేటోడు.దొరల మీద పోరాటం చేసిన ఆదివాసీ బిడ్డ సీతక్క కాలి గోటికి సరితూగని వ్యక్తి మైక్ కనపడగానే కలరింగ్ అంటూ కలరింగ్ ఇస్తున్నాడు.నిజంగా ప్రజా సేవ చేయాలంటే కరోనా సమయంలో ఏ కలుగులో దాక్కున్నాడో ఆ నాయకుడు.కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్నట్లు ఎత్తుకున్న నినాదం ఏంటి వచ్చిన బహుజన వాదం ఎక్కడికి పోయిందో కానీ, గిరిజన మహిళా అని కూడా చూడకుండా మాట్లాడుతున్నాడు.ఇతను బహుజనవాదాన్ని ముందుకు తీసుకుపోతాడా.కరోనా సమయంలో ఒక మారుమూల గూడెంకు వెళ్తుంటే అందరూ తల కొద్దిసేపు మూటలు మోస్తారని తెలియని సన్నాసి కూడా మాట్లాడుతున్నాడు.మూటలు బరువెక్కుతుంటే తలా కొద్దిసేపు మూటలు మోసే క్రమంలో సీతక్క మూటలు మోసారని, సీతక్క అభిమాని ఒక చరవాణిలో చిత్రిస్తే కూడా తప్పని మాట్లాడే దరిద్రమైన వ్యక్తులు ఇవ్వాళ మాట్లాడుతున్నారు.నువ్వు ఎంత కలరింగ్ ఇచ్చిన నీకు ఇక్కడ ఎమ్మెల్యే టికెట్ ఖరారు కాదు కానీ, రాజకీయ లబ్ధి కోసం ఎమ్మెల్యే టికెట్ కోసం ఏది పడితే అది మాట్లాడి ఉన్న పరువును బజారుకు వేసుకోకు.మేడారం జాతర, మేడారం సమ్మక్క సారలమ్మ గద్దెలు అభివృద్ధి చెందడం ఇష్టంలేని దొరల దగ్గర బాంచన్ గిరి చేసే వారు కూడా సీతక్క కీర్తిని కించపరచాలని చూస్తున్నారు.ఇంకోసారి సీతక్కగురించి అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదు..ఖబర్దార్ బి.ఆర్.ఎస్.పార్టీ దొంగ నాయకుల్లారా.పదవుల కోసం పాకులాడకుండా ప్రజా సమస్యల మీద కోట్లాడడం నేర్చుకోండి.కరోనా సమయంలో ప్రాణ భయంతో కలుగులో నక్కి ఇప్పుడు నక్క మూలుగులు నక్కుతున్న నాయకులు ప్రజా క్షేత్రంలోకి వస్తె తెలుస్తుంది.సీతక్క చేసిన ప్రజా సేవ కార్యక్రమాలు, అంతేకాని నోటికి ఎంతవస్తే అంత మాట్లాడితే నాయకులు అవుతారని అనుకోవడం వారి భ్రమఇన్ని రోజులు ఒక్కసారి కూడా మేడారం వంక కూడా చూడని బి.ఆర్.ఎస్. నాయకులు, సీతక్క చేస్తున్న అభివృద్ధిని తట్టుకోలేక వింతైన ఆరోపణలు.సీతక్క రెండు సంవత్సరాల అధికార పాలనలో మేడారం జాతర ఎంత అభివృద్ధి అయిందో చూద్దాం రా.బి.ఆర్.ఎస్.పార్టీ పదేండ్ల పాలనలో ఏం అభివృద్ధి అయిందో లెక్క తేల్చుకుందాం రా.దమ్ముంటే మేడారం వన దేవతల సన్నిధిలో మాట్లాడుకుందాం రా.సమ్మక్క – సారలమ్మ వార్ల మీద ప్రమాణం చేసి మీరు చేసిన అభివృద్ధి సీతక్క చేసిన అభివృద్ధి మాట్లాడుకుందాందొంగ ఆదివాసీ నాయకులు ఆదివాసీల అస్తిత్వం మీద దెబ్బేస్తే సీతక్క ఆదివాసీల ఆత్మ గౌరవం, ఆదివాసీల కోసం పోరాటం చేసి ప్రాణ త్యాగం చేసిన సమ్మక్క – సారలమ్మల ప్రతీకను ప్రపంచానికి చాటి చెప్పాలని చూస్తుంది.సీతక్క నిఖార్సైన ఆదివాసీ నాయకురాలు.మధ్యలో చాలా మంది దొంగలు వస్తారు పదవుల కోసం బహుజన వాదాన్ని ఎత్తుకుని, ఎత్తుకున్న బహుజన వాదాన్ని చివరిదాకా మోయకుండా దొరల కాళ్ళ దగ్గర పెట్టీ బహుజన వాదుల ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టిన వాళ్ళు కూడా నేడు మాట్లాడేటోల్లే...చీ ఒక సిద్ధాంతాన్ని అయిన సరిగ్గా మోయడం తెలుసుకొని మాట్లాడాలి.ఖబర్దార్ బి.ఆర్.ఎస్.పార్టీ దొంగ నాయకుల్లారా.పదవుల కోసం కాదు రాజకీయం చేసేది, ప్రజా సమస్యల కోసం అని తెలుసుకోండి.ఒక ఆదివాసీ మహిళను విమర్శిస్తే నాయకులు అవుదామని ఆలోచిస్తున్న మీ ఆలోచనను చంపండి.ప్రజా సేవ చేస్తే నాయకులు అవుతారని గ్రహించండి

# కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




**వర్ధన్నపేట, జనవరి 20, ప్రజా జ్యోతి :** కల్లు గీత కార్మిక సంఘం వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కల్లుగీతా కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు.మంగళవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ శివారులోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయంలో కల్లుగీతా కార్మిక సంఘం వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేజీకేఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వీరస్వామి గౌడ్, గౌరవ అధ్యక్షులు పులి సోమయ్య గౌడ్, జిల్లా గౌరవ సలహాదారులు సట్ల సూర్యయ్య గౌడ్, పర్వతగిరి మండల అధ్యక్షులు సతీష్ గౌడ్, రాయపర్తి మండల అధ్యక్షులు సంపత్ గౌడ్ హాజరై ముందుగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మెరుగు వీరస్వామి గౌడ్,జిల్లా గౌరవ సలహాదారులు, వర్ధన్నపేట మండల ప్రధాన కార్యదర్శి సట్ల సూర్యయ్య గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కల్లుగీత? కార్మికులకు రూ.4 వేలు పింఛన్, ఎక్స్?గ్రేషియా రూ.10 లక్షలకు పెంచాలన్నారు. పెండింగ్?లో ఉన్న గీత కార్మికుల ఎక్స్?గ్రేషియా డబ్బులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కల్లుగీత వృత్తి చేసే వారందరికీ కాటమయ్య రక్షణ కిట్లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల అధ్యక్షులు జనగాం యాకయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సట్ల సూర్య గౌడ్,గౌరవ అధ్యక్షులు సుదగాని లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు మెరుగు రాజయ్య గౌడ్, మండల సహాయ కార్యదర్శిలు బుర్ర అశోక్ గౌడ్, మడత ప్రశాంత్ గౌడ్, కార్యవర్గ సభ్యులు మడ్డి సుధాకర్ గౌడ్, బూర సంపత్ గౌడ్, సట్ల వెంకటరావు నరసయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలకు

## శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థుల ఎంపిక

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 20:**గణపురం క్లస్టర్ పరిధిలోని



పాఠశాలలకు నిర్వహించిన క్రీడా పోటీలు మంగళవారం నిర్వహించగా ఈ పోటీల్లో మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఖో–ఖో, కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడాంశాల్లో జరిగిన పోటీల్లో శ్రీ నారాయణ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. తమ ప్రతిభతో పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే శారీరక, మానసిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందిస్తాయని పేర్కొన్నారు.అలాగే పోతుగంటి శశిధరచారి మాట్లాడుతూ, ఇలాంటి క్రీడా పోటీలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పిఈటి లు కార్తీక్ ,రాజేందర్ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# ఎమ్మెల్యే నాగరాజుకు ఆసుపత్రి సాధన సమితి ఘనంగా సన్మానం



**వర్ధన్నపేట, జనవరి 20, ప్రజా జ్యోతి :**
పట్టణంలో 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ నిర్వహించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, నాగరాజు వంద పడకల ఆసుపత్రి సాధన సమితి సభ్యులు ఎమ్మెల్యే నాగరాజు మరియు నిమ్మాని శేఖర్ రావు ను గజమాలతో ఘనంగా సన్మానించారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజు సాధన సమితి సభ్యులతో కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన ఆశయ సాధనతో ముందుకు వెళ్లాలన్నారు.
ఈ సందర్భంగా సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ, ఆసుపత్రి సాధన కోసం గతంలో తాము రిలే నిరాహార దీక్షలు నిర్వహించామని, ఎమ్మెల్యే నాగరాజు చొరవతో తమ దీర్ఘకాలిక కల సాకారమవుతుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రారంభించడం వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధిలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తులో కూడా తాము ఎల్లప్పుడూ సహకరిస్తూ ముందుంటామని 'వంద పడకల ఆసుపత్రి సాధన సమితి' సభ్యులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# సమాజ మార్పులో సూర్య దినపత్రిక పాత్ర కీలకం

**కొడకండ్ల,సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్**

**కొడకండ్ల,జనవరి20 ( ప్రజాజ్యోతి) :**
సమాజ మార్పులో సూర్య దినపత్రిక పాత్ర కీలకమని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. మంగళవారం సూర్య దిన పత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను సర్పంచ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలోని వివిధ వర్గాల ప్రజల శ్రేయస్సు, జాతీయ వాదం, ప్రజా సంక్షేమమే పరమావధిగా సూర్య పత్రిక కొనసాగడం అభినందనీయమన్నారు. జరుగుతున్న వాస్తవాలను యధావిధిగా ప్రజలకు అందించి, ఆలోచింపజేసేలా చైతన్య పరుస్తూ, ఉన్నది ఉన్నట్లు వార్తలను అందజేస్తూ మన్నలను పొందుతుందని అన్నారు. ప్రాచీన కాలంలో సమాచార మార్పిడి వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికుల వల్ల జరిగేదని, ప్రచురణ అందుబాటులోకి వచ్చిన తర్వాత పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని పేర్కొన్నారు. ఆ తర్వాత రేడియో, టీవీ, అంతర్జాల మాధ్యమాలు అందుబాటులోకి వచ్చినా ఇప్పటికీ పత్రికల పై మక్కువ తగ్గలేదన్నారు. ప్రజలు,ప్రభుత్వానికి వారధిగా మీడియా చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా సూర్య పత్రిక నిలుస్తుందని తెలిపారు. పత్రిక ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రంగాపురం సర్పంచ్ దుబ్బాక సబిత, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నర్మేట శేఖర్, కాంగ్రెస్ నాయకులు రవీందర్, యాకన్న, చంద్రయ్యా సూర్య దిన పత్రిక రిపోర్టర్ వీరదాసు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ లోఅవినీతిపరమైన పరిపాలన

**-డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి**

**నర్సంపేట జనవరి 20 (ప్రజా జ్యోతి):**
భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గం కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ పది సంవత్సరాలు బిఆరచవతీతీచస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న దేనికోసమైతే మూడు కోట్ల మంది ప్రజలు పోరాటం చేసే బంగారు తెలంగాణ చూడాలని అనుకున్నారో పూర్తిగా ఈ రెండు పార్టీలు కూడా అవినీతిపరమైన పాలన వాళ్ళు చేశారు వీళ్ళు చేస్తున్నారు. ఎమ్మెల్యే మాధవ రెడ్డి మీ ఎన్నికల ముందు గ్రామ గ్రామన తిరుగుతూ మీరు మీ నాయకులు చెప్పిన 6 గ్యారంటీలు 420 హామీలు ఏమైనాయి ప్రజలను ఇంకెన్ని రోజులు మభ్యపెడుతూ పబ్బం గడుపుతారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ,గతంలో అధికారంలో ఉన్న బిఆరచవతీతీచస్ పార్టీ, నర్సంపేట ప్రజలకు ఏం చెప్పాలి అనుకుంటున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఏమో ప్రస్తుతం ఉన్న అధికార పార్టీ వాళ్ళు మొరం దందాకి పాల్పడుతున్నారు,నిలువునా దోచుకుంటున్నారు, మా దగ్గర ఆధారాలు ఉన్నాయి అని ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏమో వచ్చిన విమర్శ నిజమా కాదా అనేదాని గురించి చెప్పకుండా, మీరు చేసినప్పుడు ఏమైంది మీ పక్కనున్న వాళ్ళు చేసినప్పుడు ఏమైంది? వాళ్ల పేర్లు మా దగ్గర లేవా అన్ని ఆధారాలు మా దగ్గరే ఉన్నాయని ధైర్యంగా మీడియా ముందు ప్రస్తావించారు. అంటే ఇక్కడ క్లియర్ గా అర్థం అవుతుంది ఒకప్పుడు బి ఆర్ ఎస్ పార్టీ నర్సంపేట ప్రజలకు అన్యాయం చేసి దోచుకున్నారని ,ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మేం కూడా దోచుకుంటున్నామని చెప్పకనే చెప్తున్నారు. ఆధారాలు ఉన్నప్పుడు ఎందుకు లీగల్ గా ప్రొసీడ్ అవ్వడం లేదు, రెండు పార్టీలు నువ్వు నేను తినేది బయటికి చెప్పకు నేను తింటా నా గురించి బయటికి చెప్పకు. అంటే ఇలాంటి దోరనితోనేనా నర్సంపేట ప్రజలకు అన్యాయం చేసేది. ఇలాంటి రాజకీయ నాయకుల నర్సంపేట ప్రజలకు కావాల్సింది. వీళ్ళు ఇన్ని మాట్లాడుతున్నారు అసలు ఇప్పుడు అభివృద్ధి పనులు జరుగుతున్నాయి, ప్రతి ఒక్కరి దగ్గర స్మార్ట్ ఫోన్లు ఉన్నాయి ఒక్కసారి నెట్ లో సర్చ్ చేసి చూడండి సెంట్రల్ గవర్నమెంట్ ఏ మేరకు నిధులు ఇస్తుందని, ఇచ్చేదేమో కేంద్ర బిజెపి ప్రభుత్వం, తీసుకొచ్చుకున్నామని చెప్పేదేమో బి ఆర్ ఎస్ వాళ్ళు ,ఇవన్నీ అభివృద్ధి పనులు మేమే చేస్తున్నామని కాంగ్రెస్ వాళ్లు




చెప్పుకుంటున్నారు,పోయి పెట్టేది మేము కట్టెలు పెట్టేది మేము గిన్నె పెట్టేది మేము పరమాన్నం వండేది మేము వడ్డించి మేమే చేసినామంటే ఎట్లా అన్నట్టు వీళ్ళ అధికార దాహం ఎప్పటికీ తీరదు, నర్సంపేట ప్రజలని పట్టి పీడిస్తూ వాళ్ల కడుపు నింపుకోవడం వాళ్లకి అలవాటు,ప్రజల గురించి ఆలోచిస్తూ ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం పోరాడుతున్న బిజెపి పార్టీ నాయకులను ఇప్పటికైనా గుర్తించి బిజెపి పార్టీకి మద్దతిస్తూ వచ్చే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించి వాళ్లకు తగిన బుద్ధి చెప్పాలి అని అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, రూరల్ అధ్యక్షులు తనుగులు అంబేద్కర్, బిజెపి సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, కుంభం కోమల్ రెడ్డి,మల్యాల వినయ్ కుమార్, జూలూరి మనీష్ గౌడ్, ఆబోతు రాజు యాదవ్, బాల్నే జగన్,పంజాల శ్రీరామ్, కొంపల్లి రాజు, శీలం సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు గంగిడి మహేందర్ రెడ్డి, పొదిళ్ల రామచందర్, పోనుగోటి రవీంద్ర చారి,నూనె రంజిత్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, పట్టణ ఉపాధ్యక్షులు కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ్ సింగ్,కాసుల నాగేంద్రబాబు, కార్యదర్శులు చేను నరేష్, ముత్యాల శ్రీనివాస్, మాస్ శివ, అశోక్, ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రాజేందర్, బొంతరబోయిన రమేష్, యువమోర్చా నాయకులు తప్పెట్ల సతీష్, జిల్లా నాయకులు పట్టణ నాయకులు యువమోర్చా నాయకులు బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# వర్ధన్నపేటలో రూ.28 కోట్లతో 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రికి శంకుస్థాపన ఎమ్మెల్యే నాగరాజు



**వర్ధన్నపేట జనవరి 20, ప్రజా జ్యోతి :**
వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజల దీర్ఘకాలిక ఆరోగ్య అవసరాలను దృష్టిలో పెట్టుకునివర్ధన్నపేట టౌన్ పరిధి లోని పల్లె బాట సమీపంలో సుమారు రూ.28 కోట్ల వ్యయంతో 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి నేడు భూమిపూజ కార్యక్రమం నిర్వహించిన ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు. ఈ ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణంతో వర్ధన్నపేటతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు మరింత సమీపంలో అందుబాటులోకి రానున్నాయి. అత్యవసర చికిత్సలు, ప్రత్యేక వైద్య విభాగాలతో ఈ ఆసుపత్రి ప్రజల ఆరోగ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషించనుంది. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ శ్రీ మార్నేనీ రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి తో పాటు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యోదయ శ్రమ శక్తి సంఘం అధ్యక్షుడిగా బరిగల కుమార్

**ఉపాధ్యక్షుడిగా ఐత రామ్మోహన్ ఎన్నిక**



**చెన్నారావుపేట జనవరి 20 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్? సూర్యోదయ శ్రమ శక్తి పొదుపు సంఘం 17వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నూతన అధ్యక్షుడిగా బరిగల కుమార్, ఉపాధ్యక్షుడిగా ఐత రామ్మోహన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బరిగల కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పొదుపును అలవాటు చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఇతరులపై ఆధారపడకుండా ఉండాలంటే పొదుపు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సంఘం ద్వారా అవసరానికి అనుగుణంగా రుణాలు పొంది, వాటిని క్రమం తప్పకుండా చెల్లించి సంఘాభివృద్ధికి సహకరించాలని సభ్యులకు సూచించారు. నూతన పాలకవర్గ సభ్యులుగా రవికుమార్, సదయ్య, రమేష్, రవికుమార్, అక్షిత్, గణకులుగా నరేష్‌జాయింట్ అకౌంట్ మెంబర్ గా స్వామి, సందీప్ లు నియమితులైనారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సంపత్, రమేష్, రాములు, రఘు, సారయ్య మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు 100%ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ**

**చెన్నారావుపేట జనవరి 20 ( ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం లోని పలు పాఠశాలలను జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్శనలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను, ఉపాధ్యాయుల టీచింగ్ డైరీ లను ,విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే తరగతి గదిలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యం లను మరియు ఉపాధ్యాయుల తరగతి బోధనను మరియు మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం ను వడ్డించాలని తెలిపారు. అలాగే పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి ఏ.ఎం. ఓ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలలో విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి అని కష్టపడి చదవాలని తెలిపారు. ఉదయం,సాయంత్రం జరుగుతున్న ప్రత్యేక తరగతులను విద్యార్థులుసద్వినియోగంచేసుకోవాలనికోరారు. ఎం.ఆర్.సి.కార్యాలయం ను ఏ.ఎం. ఓ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. అలాగే ఫిబ్రవరి మాసం లో 26వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మూడవ తరగతి విద్యార్థులకు తెలుగు ,ఇంగ్లీష్,గణితం సబ్జెక్ట్స్ పై ఎస్.సి. ఈ . ఆర్.టి వారు



నిర్వహిస్తున్న ఫౌండేషన్ ఆఫ్ లెర్నింగ్ స్టడీ సర్వే ఎగ్జామ్ ఉంది కావున ఉపాధ్యాయులు విధిగా విద్యార్థులకు మాక్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ఖాన్ అకాడమీ,ఫిజిక్స్ వాల, ఎకో క్లబ్స్,తదితర అంశాలపై ఉపాధ్యాయుల కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాపమ్మ,ప్రభాకర రావు మరియు ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు కిషోర్ ,రవి, రామాచారి,సూరయ్య,అనిల్,మాధురి,జగన్మోహన్,కృష్ణమూర్తి,బిక్షపతి,ఈర్య,తేజస్విని,టీవీ సత్యనారాయణ,స్వామి,నర్సింహారెడ్డి, ఎం. ఆర్.సి.సిబ్బంది అశోక్,స్వప్న, సీఆర్పీ లు సంపత్ ,బాలు ,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# ఒక ఆసుపత్రికి రెండుసార్లు శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉంది

**భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి**



**వర్ధన్నపేట జనవరి 20, ప్రజా జ్యోతి :** వంద పడకల ఆస్పత్రి నియోజకవర్గం లో నిర్మిస్తున్నామని చెప్పి గత రెండు నెలల క్రితం కట్ర్యాల గ్రామ శివారులోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద కల ప్రభుత్వ భూమిలో శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు ఇప్పుడు మళ్లీ దాన్ని వర్ధన్నపేట మండల కేంద్రంలో శంకుస్థాపన చేయడం చాలా విదురంగా ఉంది అని బిజెపి జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి అన్నారు. వంద పడకల ఆసుపత్రిని కట్ర్యాల మరియు వర్ధన్నపేట లో నిర్మించడం ఎలా సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ని మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే నాగరాజు ప్రయత్నం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల ముందు కట్ర్యాల గ్రామ శివారులో శంకుస్థాపన చేసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నం చేశారు కానీ అది సఫలం కాకపోవడంతో ఇప్పుడు వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో మున్సిపల్ ఎలక్షన్ సమీపిస్తున్న సమయంలో అక్కడి ప్రజల్ని మోసం చేసి వెలువాలనే విధానంతో కట్ర్యాల నుంచి వర్ధన్నపేటకు ప్రజలు అర్థం చేసుకోవాలని మహేందర్ రెడ్డి ప్రజలకు హితువు పలికారు. మూడు మండలాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద నిర్మించ తలపెట్టిన 100 పడకల ఆసుపత్రి ఏ కారణం చేత వర్ధన్నపేటకు తరలిస్తున్నారు. ప్రజలకు చెప్పాలని మహేందర్రెడ్డి ప్రజల తరపున డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా పనిచేయని ఎమ్మెల్యే చేసిన శంకుస్థాపనలు కూడా మరో స్థలానికి మార్చుతూ ప్రజల్ని మోసం చేయడం బాగా తెలుసుకున్నారని కానీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరియు ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే గారికి ప్రజలు గట్టి బుద్ధి చెప్తారని మహేందర్ రెడ్డి అన్నారు. ఆస్పత్రి తరలి వెళ్తా ఉంటే కట్ర్యాల. కడారి గూడెం. ఉప్పరపల్లి. నల్లబెల్లి. కక్కిరాలపల్లి. పంతిని. చెన్నారం. వడ్లకొండ. చౌటపల్లి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళు అప్పగించి చూస్తున్నారు తప్ప చేసేదేమీ లేక మొద్దు నిద్రవహిస్తున్నారని మహేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులను విమర్శించారు. గతంలో శంకుస్థాపన చేసిన ఉప్పరపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఆసుపత్రి నిర్మాణం జరగకపోతే చుట్టుపక్క గ్రామాల ప్రజలను కలుపుకొని మేము కూడా ధర్నాలు చేసి బందులకు పిలుపునిచ్చి దాని సాధించుకునే విధంగా మూడు మండలాల ప్రజలను కలుపుకొని వెళ్తామని మహేందర్ రెడ్డి గారు ఈ సమావేశంలో పేర్కొన్నారు.

## ప్రజాజ్యోతి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని

**వర్ధన్నపేట జనవరి 20, ప్రజా జ్యోతి :**



ప్రజా జ్యోతి దినపత్రిక 2026 సంవత్సరం నూతన క్యాలెండర్ ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మరియు మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆవిష్కరించారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో వర్ధన్నపేట ప్రజా జ్యోతి రిపోర్టర్ మహమ్మద్ రఫీ తో కలిసి ఈ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా సీనియర్ నాయకులు వర్ధన్నపేట మున్సిపాలిటీ ఇంచార్జ్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షులు తూళ్ల రవి, మాజీ కౌన్సిలర్ సమ్మెట సుధీర్, జిల్లా నాయకులు మన్నే బాబురావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్ లో చేరికలు

**వర్ధన్నపేట, జనవరి 20, ప్రజా జ్యోతి :**



వర్ధన్నపేట పట్టణ పరిధిలోని డిసి తండా 6వ వార్డుకు చెందిన బిఆర్ఎస్,బీజేపీ పార్టీల నుంచి పలువురు వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు మరియు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ లు మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తున్నాయని అన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించేందుకు కొత్త-పాత అనే తేడాలు లేకుండా అందరూ ఐక్యంగా, సమన్వయంతో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను ప్రజాప్రతినిధులుగా పరిష్కరించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ శ్రీ మార్నేనీ రవీందర్ రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, , టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు దేవేందర్, తారాభాయి, శ్రీధర్ తో పాటు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడికి అండగా నిలిచిన స్నేహితులు



**దేవరుప్పుల జనవరి 20 (ప్రజాజ్యోతి) :** దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామానికి చెందిన సౌడ కృష్ణ ఇటీవల ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వారి 10వ తరగతి స్నేహితులు మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.12500 ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గౌడిశాల రమేశ్ బాబు, మహమ్మద్ షబ్బీర్, గుంజె రవి కుమార్, పోచంపల్లి కృష్ణమూర్తి, మొలుగూరి సంతోష్ పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతర ప్రాముఖ్యతను పెంచాలి

**ఏర్పాట్లపై అధికారులను ఆదేశించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి**



**ఆత్మకూరు, జనవరి 20, (ప్రజా జ్యోతి):** ఆగ్రహం పహాడ్? శ్రీ సమ్మక్క--సారలమ్మ జాతరను మరింత వైభవంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ జాతర ప్రాముఖ్యతను పెంచేలా కృషి చేయాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆత్మకూరు మండలం ఆగ్రహం పాడు గ్రామంలోని శ్రీ సమ్మక్క--సారలమ్మ గద్దెల ప్రాంగణంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి జాతర ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ నెల 28 నుంచి 31 వరకు జరగనున్న జాతరకు లక్షలాదిమంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను శాఖల వారిగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. జాతర సందర్భంగా భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్?, వైద్య సేవలు, రవాణా, భద్రత తదితర మౌలిక వసతులు ఎలాంటి లోటుపాట్లు లేకుండా కల్పించాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జరిగిన జాతర కంటే భిన్నంగా, ఈసారి భక్తులు ప్రశాంత వాతావరణంలో శ్రీ సమ్మక్క--సారలమ్మ తల్లులను దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఇది మన ఇంటి పండుగ లాంటిదని, పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా వసతి సౌకర్యాలను విస్తరిస్తున్నామని చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, జాతర ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా

**హరీష్ రావును లక్ష్యంగా చేసుకున్న రాజకీయ ప్రతీకారాలకు ఘాటైన హెచ్చరిక**



**పరకాల, జనవరి 20, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న రాజకీయ ప్రతీకార చర్యలపై పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావును లక్ష్యంగా చేసుకుని కొనసాగుతున్న కేసులు, విచారణలు కక్షపూరిత రాజకీయాలకు నిదర్శనమని ఆయన విమర్శించారు. హరీష్ రావును భయపెట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఉడత ఊపులు, తాటాకు చప్పుళ్లకే పరిమితమని ఎద్దేవా చేశారు. ఇలాంటి చర్యలతో ఆయన వెనక్కి తగ్గుతారని భావించడం కాంగ్రెస్ ప్రభుత్వ అజ్ఞానం, భ్రమ మాత్రమేనని స్పష్టం చేశారు. అక్రమంగా ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలు విధించినా, అబద్ధాల పునాదులపై కట్టిన కాంగ్రెస్ రాజకీయ కోటను రాబోయే ఎన్నికల్లో బీఆర్?ఎస్ పార్టీ నేలమట్టం చేస్తుందన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు చట్టానికి గౌరవం ఇచ్చే నాయకుడని, విచారణలకు పిలిస్తే ఒక్కసారైనా కాదు. ఎన్నిసార్లైనా హాజరవుతారని చల్లా పేర్కొన్నారు. అయితే కేసుల పేరుతో, కుట్రలతో ప్రజల దృష్టిని మళ్లించాలనుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి అది సాధ్యం కాదని హెచ్చరించారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందుగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేసుకోవాలని సూచించారు. కక్ష రాజకీయాలు, కేసుల రాజకీయాలు కాకుండా ప్రజల సమస్యల పరిష్కారమే పాలన లక్ష్యంగా ఉండాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు గొప్పగా ప్రచారం చేసిన ఆరు గ్యారంటీలను ఇప్పటికైనా అమలు చేసి ప్రజలకు సమాధానం చెప్పాలని కోరారు. హరీష్ రావు వెనుక ఒక్క వ్యక్తి కాదు, యావత్ తెలంగాణ ప్రజల కోట్లాది గొంతుకలు ఉన్నాయని చల్లా స్పష్టం చేశారు. బీఆర్?ఎస్ పార్టీని, దాని నాయకత్వాన్ని భయపెట్టే ప్రయత్నాలు మానుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. చివరగా, ప్రజా తీర్పే కాంగ్రెస్ రాజకీయాలకు అసలు రిమాండ్? అని ఆయన వ్యాఖ్యానించారు.

# సాయంపేటలో పశువులకు గర్భకోశ వ్యాధి శిబిరం

**ధర్మారం, జనవరి20(ప్రజా జ్యోతి న్యూస్):** సాయంపేట గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని పశుగణ అభివృద్ధి సంస్థ,పశువర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి ప్రారంభించారు. రైతులు వ్యవసాయశీతో పాటు పాడి పశువులు పెంచుకోవాలని సర్పంచ్ సూచించారు. పశువులకు సోకే గర్భకోశ వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి డాక్టర్ అజయ్ కుమార్ సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సూపర్వైజర్ రాఘవ మాట్లాడుతూ రైతులు పాడి పశువులకు కృత్రిమ గర్భా ధారణ ఇంజక్షన్స్ వేసుకోవడం ద్వారా అధిక పాల దిగుబడి పెరుగుతుందని మేలు జాతి దూడలు జన్మిస్తాయని అన్నారు. గోపాలమిత్ర చేసే కృతిమ గర్భాధారణ ద్వారా ఆడదూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందని పాడి రైతులు దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యాల రజిత రాకేష్,వార్డు సభ్యులు



బొమ్మగాని సాక్షిత మహేష్,ఆకునూరి మల్లేష్,కాంపెల్లి కిష్టయ్య, చేనేల్లి సత్తయ్య,పబ్బతి స్వామి,ఐలవేణి కనుకమ్మ అంజయ్య,కాంపెల్లి ఏషమ్మ,రాంకిరణ్,ఎలచవతీతీచసచవతీతీచ గోపాల మిత్రులు మల్లెశం,రాజేశం,పాడి రైతులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హసన్‌పర్తి,జనవరి 20(ప్రజాజ్యోతి):** పంచాయతీరాజ్ చట్టం ప్రకారం సర్పంచులు తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హసన్?పర్తి మండల కేంద్రంలోని విస్తరణ శిక్షణ కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచులకు ఉన్న అధికారాలు, విధులు, బాధ్యతలు, పరిమితులపై అవగాహన కల్పించే విధంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణను కలెక్టర్ సమీక్షించారు. ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు భీమదేవరపల్లి, కమలాపూర్, నడికూడ, ఆత్మకూరు, శాయంపేట మండలాలకు చెందిన 103 మంది సర్పంచులకు గ్రామ పంచాయతీల నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాలు, బాధ్యతలపై శిక్షణ కొనసాగుతోంది. శిక్షణలో పాల్గొంటున్న సర్పంచులతో కలెక్టర్ మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తిస్తూ గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. స్వచ్ఛమైన, సుస్థిరమైన గ్రామాల నిర్మాణమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల భవిష్యత్తు సర్పంచుల కృషిపైనే ఆధారపడి ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, విస్తరణ శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ కౌసల్యదేవి, జిల్లా స్థాయి అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సమాచార--విద్యా--సంవేదన సమన్వయ అధికారి సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకల పై ఆర్జీవన్ జిఎం సమీక్ష

**గోదావరిఖని , జనవరి 20(ప్రజా జ్యోతి):** గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఈనెల 26న నిర్వహించతలబెట్టిన గణతంత్ర వేడుకలపై సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళవారం స్థానిక జిఎం కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి ఆర్జివన్ ఏరియాలోని వివిధ విభాగాల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని,జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో పరేడ్ కోసం మార్చ్ పాస్ట్,జాతీయ గీతం,సాంస్కృతిక కార్యక్రమాలకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని,ఈ సారి జరుగు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులకు సీట్లు సమకూర్చాలని తెలిపారు.

# యువత ఐక్యత కోసం మైభారత్

**వికాస్ మండల్ అభియాన్ ప్రారంభం**

**ధర్మారం,జనవరి20(ప్రజా జ్యోతి న్యూస్)** :గ్రామీణ యువతను ఏకం చేసి వారిని అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా 'మై భారత్ పెద్దపల్లి' మరియు 'యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ - పత్తిపాక' వారి సంయుక్త ఆధ్వర్యంలో "వికాస్ మండల్ అభియాన్" కార్యక్రమాన్ని మంగళవారం పత్తిపాక గ్రామంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...గ్రామీణ స్థాయిలో ఉన్న యువజన సంఘాలను బలోపేతం చేయడమేనని తెలిపారు.